ISSN:3048-5908 Impact Factor:5.379(SJIF)

సాహిత్య తరంగిణి
(తెలుగు పరిశోధన పత్రిక)

Indexed in: Google Scholar, Academia, Internet Archives etc.
A Peer-Reviewed Telugu Journal; Volume-2, Issue-1, (Jan-Mar), 2025

# కిన్నెర వాణీ

**డా. బి. మేరీ కుమారి**

తెలుగు ఉపన్యాసకురాలు, JMJ కళాశాల, తెనాలి

Article Received: 18/02/2025 Article Accepted: 25/02/2025 Published Online: 27/02/2025

DOI:10.53414/Sahithyatharangini.2025.2.1.111

**స్థూల అంశం:** మొట్టమొదటి జ్ఞాన పీఠ పురస్కార గ్రహీత. సాహితీ వనానికే ఆధ్యుడు శ్రీ విశ్వనాథ సత్యనారాయణ వీరి సాహిత్యం సాహిత్యాభిమానులకు ఈయన ఆధునికులలో సాంప్రదాయ వాది విద్యార్థి దశలోనే వేయి పడగలు అనే నవలను రాశారు. ఇది హిందీలోకి సహస్రఫణ్ పేరిట అనువాదం చేయబడింది. ఇది తెలుగు జాతి అంతటికి ఎనలేని కీర్తి ప్రతిష్టలు తెచ్చి పెట్టినది ప్రౌఢ వయస్సులో అనుభవాన్ని రంగరించి భక్తి పారవశ్యంలో రాసిన కల్పవృక్షం విశ్వనాథ పాలిట కల్పవృక్షమే అయ్యింది ఇదియే జ్ఞానపీఠ పురస్కారాన్ని అందించింది. ఇవన్నీ ఒకటి అయితే సాహిత్యాభిలాషులకు శ్రవణానందం, నయనానందం కలిగించేది మరోకటి అదే కిన్నెరసాని.

**కీలక పదాలు:** కిన్నెర సాని – విశ్వ – భావ కవిత్వం – నది వర్ణన – స్త్రీ లక్షణం – విరహవేదన.

**కిన్నెర వాణీ:** 1923 లో మొట్ట మొదటి సారిగా కవిగారు భద్రాచలం సమీపంలోని కిన్నెరవాగు చూడటం జరిగింది వాగు అందమైన పేరు నది హెూరు ఆయన అంతర్ నేత్రాన్ని తెరిపించాయి. విశ్వనాథ పాడుకోవటానికి అనువుగా ఉన్న కథలో కూడిన రచనా విధానము. యిందులోని కథ స్వల్పం కాని అందులోని సామాజిక స్పృహ అనల్పం. కిన్నెర మహా ప్రతివ్రత మధ్యలో వచ్చిన చిక్కు అంతా అత్తా కోడళ్ళు మధ్యే అందుకే పెద్దలు అంటారు 'అత్తలేని కోడలు ఉత్తమరాలు, కోడలు లేని అత్త గుణవంతురాలు' అని అత్తగారు కిన్నెర మీద నిందలు వేయటం పని అయింది. అత్త పెట్టే ఆరళ్ళు భరించలేక ఉద్విగ్నురాలై హృదయం శోక సముద్రంగా మారగా భర్త మారడు, తన తల్లినే సమర్థిస్తాడు అని నిర్ణయించుకుని నీలాప నిందలు పడలేక అడవుల వెంట పరుగెత్తింది. భర్త వెంటనే ఆమెతో వెళ్ళి వద్దు అని కౌగిలించు కున్నాడు.

కానీ ఆమె అతని కౌగిట్లో కరిగి నీరై, వాగై ప్రవహించింది.

“కరిగింది కరిగింది కరిగింది

కరిగి కిన్నెరసాని వరదలై పారింది

ISSN:3048-5908 Impact Factor:5.379(SJIF)

సాహిత్య తరంగిణి

(తెలుగు పరిశోధన పత్రిక)

Indexed in: Google Scholar, Academia, Internet Archives etc.

A Peer-Reviewed Telugu Journal; Volume-2, Issue-1, (Jan-Mar), 2025

తరుణి కిన్నెరసాని తరకల్లు కట్టింది
పడతి కిన్నెరసాని పరుగుల్లు పెట్టింది"

అని ఇంటి నుండి ఏడ్చు కుంటూ పరుగు పరుగున పరుగెత్తి ప్రవాహంలాగ అయింది అని చెప్పటం చూస్తే ఒక స్త్రీ యొక్క దుఃఖాన్ని, మానసిక క్షోభ ను దగ్గరనుండి గమనించేవాడు లాగ కన్పిస్తాడు కవిగారు ఆమెను చూసి బాధతో ఇలా అంటాడు.

'అప్పుడె నిలువున నీరై యెప్పుడు ప్రవహించితివే' అని ఆశ్చర్యపోవడం అతని వంతయింది పరిగెత్తి ఆమె సిగను పట్టుకున్నాడు కాని చేతిలో జుట్టుకి బదులుగా నీటి పొరలు కాలువ గట్టినాయి. నీవు ఇలా అయితే నాలో నా ప్రాణాలు ఉంటాయా అని ఆక్రోశిస్తాడు. నీవు రాళ్ళల్లో, కొండల్లో, గుట్టల్లో ఎలా ప్రవహిస్తావో అని వాపోతాడు. చివరికి నేను కూడా నీలాగా ప్రవాహమై వస్తాను రానియ్యమంటాడు ఏడ్వని వారిచేత ఏడిపించడము, ఏడిచే వారిచేత నవ్వించటమూ చేయగల ఘటనా ఘటన సమర్థులు కవి. కిన్నెరకోసం ఏడ్చి ఏడ్చి అతని కంఠం సన్నబడిందట. కళ్ళు మందగించాయట శాపముతో అహల్య శిలకాగా దుఃఖము చేత కిన్నెర పతి శిల అయ్యాడు. ఇలా నది, రాయి రెంటిని పరిశీలించి నట్లయితే ప్రబంధం యుగంలో రామరాజభూషణుడు రాసిన వసుచరిత్ర లో శుక్తిమతి నది కోలాహల పర్వతమును గుర్తుచేస్తుంది ప్రాచీనము నుండి సంప్రదాయాన్ని పాటించటమే కాక సాహితీ సంప్రదాయము కూడా పాటించాడు. మంచి కిన్నెరసాని మగని కెక్కిన చానయైనప్పటికీ ' నదీనాంసాగరో గతిః అన్నట్టుగా వాగుగా యెప్పుడు మారినదో అప్పుడే కడలి రాజు కౌగిటిలో దూరవలసిన పరిస్థితి ఏర్పడినదని సంద్రం సంతోషించినది.

"ఓ నాథ నిను వీడి వచ్చే
ఓ రాజ నిను వీడి వచ్చి
నా యొడల్సయితమ్ము నానా జనులు కోర
యీపేవపుం బ్రతుకేల పొందితినిరా"

అంటూ దుఃఖించింది కిన్నెర పతిని విడిచిన సతి బ్రతుక ఏ విధముగా ఉంటుందో అనేక మంది ఎలా ఎగతాళి చేస్తారో అనే సామాజిక సత్యం కిన్నెర సాని ద్వారా వివరించాడు కవి దీనికి సాదృశ్యముగా కుందుర్తి ఆంజనేయులు నగరంలో వాన అనే దానిలో వాన చినుకుకు కూడా ఒక మనస్సు ఉందని కోర్టు భవనం మీద, అసెంబ్లీ మీద పడిన చినుకు ఎలా ఫీలు అవుతుందో వివరించాడు.

ISSN:3048-5908 Impact Factor:5.379(SJIF)

సాహిత్య తరంగిణి

(తెలుగు పరిశోధన పత్రిక)

Indexed in: Google Scholar, Academia, Internet Archives etc.

A Peer-Reviewed Telugu Journal; Volume-2, Issue-1, (Jan-Mar), 2025

తెలుగు దైవము భద్రాది పై నెలకొన్న
రామయ్య అతని దర్శనము చేసే త్రోవ
కాచింది కిన్నెర..........

యిలా తెలుగు యాత్రికులకు నీడను నీటిని అందివ్వటమే గాక తెలుగింటి ఆడపడుచులకు తన జీవితాన్నే సందేశంగా అందించింది విశ్వనాధ వారి కిన్నెరసాని. కవి గారు కిన్నెర ద్వారా స్త్రీ, కి పురుషునికి సందేశాన్ని అందించాడు.

**ముగింపు:** పురుషుడు కొడుకుగా, భర్తగా అనేక బాధ్యతలు ఉంటాయని వాటి అన్నింటిని చాక చక్యంతో, తెలివిగా జయించాలి కాని యిలా తెలివితక్కువగా వ్యవహరించకూడదు. భర్తను వీడిన స్త్రీని లోకంలో ఉన్న కీచకులు ఎలా ఇబ్బందులు పెడతారో అని సముద్ర పరంగా చక్కగా చూపించారు కవిగారు.

**ఆధార గ్రంథాలు:**


1. కిన్నెర సాని పాట, విశ్వనాథ సత్యనారాయణ, విశాలాంధ్ర పబ్లిషింగ్ హౌస్, హైదరాబాద్, 1987.
2. తెలుగు సాహిత్య చరిత్ర, ద్వా. నా. శాస్త్రి, విశాలాంధ్ర పబ్లిషింగ్ హౌస్, హైదరాబాద్, 1997.
3. తెలుగు సాహిత్య సమీక్ష, జి. నాగయ్య, ప్రజాశక్తి బుక్ హౌస్, హైదరాబాద్, 1983.
4. వసు చరిత్ర, రామరాజ భూషణుడు, నవోదయ పబ్లిషర్స్, హైద్రాబాద్, 1978.